తరువాత శ్రీ. డి వి. నరస రాజు గారు మొదట వ్రాసినది "అంతర్వాణి" నాటిక అన్నారు. ఆ నాటిక వ్రాసిన కాలంలో "మహాత్మా గాంధీ" 'అంతర్వాణి'' కి ఇచ్చిన ప్రాముఖ్యం ఆ నాటిక. ఇతివృత్తానికి ప్రేరకమన్నారు. అయితే నాటికారచనకు ప్రేరేపించినది ఆంధ్ర నాటక కళాపరిషత్తు నాటక పోటీలు చూడడానికి, వానిలో పాల్గొనడానికి గల వుత్సాహమేనని అన్నారు.

మే 27 న వీరేశలింగ వర్ధంతిని పొట్టి శ్రీరాములు స్మారక మందిరంలో సాయంకాలం 6గంటలకు జరపడానికి యీ సమావేశం నిర్ణయించింది

# ఎసాల్ట్ అండ్ రేప్

మంథా వెంకట రమణరావు

నాలుగో నెల కడుపుతో ఉంది ఆడది. నూతిదగ్గర నీళ్లు తోడుతోంది. ఉదయం పది గంటలయింది. మొగుడు తెలుగు పండితుడు. ఇంటిలోంచి ఒక గావుకేక పెట్టేడు.

"ఏమే! ఎక్కడచచ్చావు! స్కూలుకి వేళయిపోతూంది!"

"వచ్చే వచ్చే!" ఆమెపరుగుతీసింది, ఇంట్లోకి.

"ఏమిటి వచ్చే వచ్చే?" అతనికి చెప్పలేనంత కోపం వచ్చింది. అతనికలా కోపం వస్తూనే వుంటుంది. పెళ్లాం మొహం చూసే సరికి వస్తుందా కోపం. స్కూల్లో అబ్బాయిల ముందు అమ్మాయిల ముందూ నవ్వుతూ, నవ్విస్తూ ఉంటాడు. చలోక్తులు విసుర్తూ ఉంటాడు. కాని ఇంటిదగ్గర పెళ్ళాన్ని చూడగానే ఎందుకొస్తుందో కోపంమరి!

కోపం మరి దేవుడిచ్చిన గుణంగా? కామంతోనే అదీతీర్చేసు కోవాలిగా? స్కూలుమాష్టరు కోపం ఎవరికి ఖాతరు? పెళ్లానికి ఖాతరు! పెళ్లాం అంటే సమాజం నీకిచ్చిన ఆడది. నీ ఆర్జన మీద, నీ మగతనం మీదా, తిండికోసం బట్టకోసం భద్రత కోసం ఆధారపడి ఉన్న ఆవిడ. నువ్వువదిలేస్తే మనవ్యవస్థలో మరెవ్వరూ చేరదీయనిది.

ఎక్కడికిపోతుంది? చచ్చినట్టు పడుంటుంది: ఇద్దరు పిల్లల్ని కనిపెట్టింది — ఇన్‌వెంట్ చెయ్యలేదు. డెలివర్ చేసింది. మరోపిల్లని కనబోతూంది. ఎవ్వరూ ఉంచుకోమన్నా వుంచుకోరు. బొక్కనుచేసి వదిలేసేవు. ఇదే పొదుగు లేని ఆవు ఎవరికి కావాలి? నీకు మరి తప్పదు! ఆమెకు నువ్వు మరి తప్పేటట్టులేవు.

అతనికి కోపం వచ్చింది. కోపంవస్తే నేను మనిషిని కానండీ! అంటూ జోకు జోకుతూ ఉంటాడు, మిత్ర బృందంతో. ఆ సంగతి ఆ యిల్లాలికి తెలుసు. కోపం వస్తేఆబోతు. కామం వచ్చినా ఆబోతు ఔతాడని ఆ అబలకితెలుసు.

"మాటమాటకి జవాబి వు? నీకు కళ్లు నెత్తిమీద కొచ్చాయే!" అవునికట్టే కన్నెతాడుతో, పుస్తెకట్టితెచ్చిన కన్నెని కమ్చితో కొట్టినట్లు కొట్టేడు ఆమె నోరెత్త

లేదు! మూలుగుతూ, కొట్టకండి! వడ్డిస్తానండీ అంటూ కాళ్లుపట్టుకుంది.

"నీకు ఒళ్లు కొవ్వింందే! మదంఎక్కువయిందే!"

ఔను! నీవు పెట్టే పచ్చడి మెతుకులు చారునీళ్లతో ఆమెఒళ్లు కొవ్వింది. మద మెక్కువయింది!

ఆమె నోరెత్త లేదు, ఆమె ఎన్నో పతివ్రతల కథలు చదివింది. పెళ్లి చేసుకొన్నాక పతేదైవంఅని ఆమె పురాణాలు ఘోషించేయి. ఆ ఘోషతో చెవులు గింగుర్లెత్తిపోయేవి. "మొగుడు చెప్పినట్లు విను. అతడి పాదాలదగ్గర పడుండమే నీకు ధర్మం!" అని అమ్మా నాన్నా చెప్పేరు. పతివ్రతలా ఉండక ఆమె ఎలా ఉండగలదు? ఆమెకి ఆకలి వెయ్యదు. తిండి ఆనందాన్నివ్వదు. ప్రపంచంలో రసుగుల్లాలూ, జిలేబీలూ, ఇడ్లీలూ, దోసెలూ ఉంటాయని ఆమె ఏనాడో మరచిపోయింది. ఈభర్తనే జన్మజన్మలకి ఇవ్వమని ఆమె కోరుకుంది,

అతడు కొడుతూనే ఉన్నాడు. ఆమె కిక్కురు మనకుండా పడి ఉంది!

ఆరాత్రి పిల్లలు .... మరో గదిలో పడుకున్నాక అతడికి ఆరోజునఎక్కడో చూసిన అందమైన ఆడదాని వంపులు గుర్తుకిరాగా రిఫ్లెక్స్ ఏక్షన్ వల్ల కామం బుసలు కొట్టగా, భార్య మీద ఆబోతులా పడ్డాడు,

"నాకీవేళ బాగుండలేదు! వదిలి పెట్టండీ. తలతిప్పుతోంది! ఒళ్లల్లా దెబ్బల వల్లనొప్పి. కడుపులో తిప్పుతోంది! వదలండీ" – బ్రతిమిలాడింది.

"ఏం? ఎందుకుబాగులేదు నీఒంట్లో? దిమ్మచక్కలా పగలల్లా తిరిగేవే లేచి? మంచం ఎక్కేసరికేనా నీ మూల్గులు?"

"లేదండీ! పొత్తి కడుపులో బాధగా ఉందండీ! ఈ ఒక్క రోజుకీ ఒదలండి..."

"నా దగ్గరికి వచ్చేసరికే నీకు నొప్పులు? నన్ను యిష్టముండే పెళ్ళాడేవా?"

"నన్నెందు కిలా మాటలతో బాధ పెడతారు? ఈ ఒక్క రోజుకే!" ఆమె కెవ్వున మూల్గింది. కామంతో బుసలు కొట్టే ఆబోతులా ఆమెను ఆక్రమించుకున్నాడు.

ఆడది ఒక పెట్టి. అందులో ఒక మగాడు పుస్తె కట్టగా చిక్కుకున్న ఒక ఆడది. ఆమె మూల్గులు! అధికారం అతడిది. అనుభవం ఆమెది. . ,

అతడు గుర్రుపెట్టి నిద్ర పోయాడు. ఆమెరాత్రల్లా బాధతో ఏడుస్తూనేఉంది. మూల్గుతూనే ఉంది. . .


అడ్వర్ టైజ్ మెంటు రేట్లు

| | |
|---|---|
| మొదటి పేజి | రు. 150 |
| లోపలి పేజి | రు. 100 |
| లోపలి అర పేజి | రు. 75 |
| అట్ట చివర పేజి | రు. 250 |
| 2, 3 అట్ట పేజీలకు | రు. 200 |

ఒక సంవత్సరంలో వాడుకునే 12 పేజీలకు, అట్టపేజీలకు 15 శాతం డిస్కౌంట్.


సాహిత్య గోష్ఠి

జూన్ నెల 4 తేదీ (ఆదివారం)

'నా రచనకు ప్రేరణ'

పొట్టి శ్రీరాములు స్మారక మందిరం లక్‌లో, సాయంత్రం 6 గంటలకు.